GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 3 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం

9లో

గండిపేట్(క్రైం మిర్రర్): యూజీ, పీజీ, పీహెచ్‌డీ పిజేటిఏయూ ఐసీఏఆర్ డిఏఆర్ఈ ఎస్‌బీఐ ఆరిసా ల్యాబ్ జి బీటెక్ ఓజీపీఏ బీఎస్ఈ జి.ఈ.సిహెచ్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. 2021- 2022 మధ్య ఉత్తీర్ణులైన 844



# స్థానిక ఎన్నికలపై బీసీల గురి..!



- జనాభా దామాషా ప్రకారం పెరగనున్న కోటా
- గతంలో 22 శాతం రిజర్వేషన్..
- ఈసారి 42 శాతం పెంపునకు ప్రభుత్వం ఆర్డినెన్స్
- గత ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీల హవా
- పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో వారిదే పై చేయి

**క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టడంతో వెనుకబడ్డ కులస్థుల (బీసీ) జనాభాపై క్లారిటీ వచ్చింది. మొత్తం రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీ జనాభా ఉన్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. దీంతో స్థానిక ఎన్నికలపై ఆ కులాలకు చెందిన ఆశావహులు గురిపెడుతు న్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం బీసీలకు సముచి త స్థానాన్ని కల్పించేందుకు సన్నాహాలు చేస్తోంది. అ సెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి వేదికగా బీసీ లకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది. అదే సమయంలో తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలం టూ బీసీ సంఘాలు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చే స్తున్నాయి. ఈ నేపథ్యంలో గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీలు సత్తా చాటిన విషయమై ప్రస్తుతం విస్తృత చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో బీసీలకు 22 శాతమే రిజర్వేషన్ కల్పించగా అప్పటి ఎన్నికల్లో బీసీ కులస్తులు తమ ప్రభావాన్ని చాటారు. ఈ సారి ఎన్ని కల్లో 42 శాతం రిజర్వేషన్‌లను ఆర్డినెన్స్ మా ర్గంలో అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో బీసీల ప్రాతినిథ్యం మరింతగా పెరుగుతుందన్న అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



మిగతా 2లో

## బిఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయులు మధ్య తోపులాట

- ఆధిపత్య పోరులో ప్రజా సమస్యలు పక్కన పెట్టి కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు
- ఆధిపత్య పోరులో కొట్టుకున్నంత పని చేసిన ఇరువర్గాలు
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని టార్గెట్ చేసిన కాంగ్రెస్ వర్గీయులు
- ఈ సంఘటన తొ ప్రోటోకాల్ ఆరోపణలు నిజమైన వైనం
- రాజ్యాంగ బద్దంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధికి చేదు అనుభవం
- ఏ పదవి లేని వ్యక్తులు దర్జాగా ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటున్న వైనం
- నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజీ రెడ్డి చేస్తున్నది ఏమిటి
- ఏ అధికారిక హొదా కూడ లేని రాజీ రెడ్డి కారుకు సైరన్ ఎందుకు
- తానే ఒక ఎమ్మెల్యే గా ఊహించుకుంటూ తిరుగుతున్న వైనం
- ఏ పదవి లేని రాజిరెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలలో ఎలా పాల్గొంటారని ప్రశ్న
- ఇరు పార్టీల నాయకులు పోలీస్ స్టేషన్ లో ఒకరు పై ఒకరు పిర్యాదు
- ప్రభుత్వ పెద్దలు కల్పించుకోకపోతే నర్సాపూర్ లో అల్లర్లు చెలరేగే అవకాశం

10లో



## నేడు గణేష్ ఉత్సవ సమితి సమావేశం


**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ అసెంబ్లీ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు భాగ్యనగర్ గణేష్ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్ తెలిపారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శారదాధామంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఉదయం 10 గంటలకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి డివిజన్, ప్రతి మండలం నుంచి ఒక కన్వీనర్, నలుగురు జాయింట్ కన్వీనర్లను తీసుకోని రావాలన్నారు. ఈ సమావేశానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు వైకుంఠం, కార్యవర్గ సభ్యులు రూపు రాజులు హాజరవుతారన్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సమయానికి వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్యలు తీర్చాలి

**- మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్**

**రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేత**

**గండిపేట్(క్రైం మిర్రర్):** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేపట్టి ప్రజల సమస్యలను తీర్చాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ కోరారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు నిత్యం ఇరుకు రోడ్డులతో ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. లింక్ రోడ్ల విస్తరణ, నూతన రోడ్లు నిర్మాణం పనులు చేపట్టాలన్నారు. లాంకోహిల్స్? కొత్త రోడ్డు నుంచి పుప్పాలగూడ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం సర్కిల్ రకు, పుప్పాలగూడ ప్రభుత్వ భూమి నుంచి నూతన రోడ్డు నిర్మాణ పనులకు త్వరగా ప్రభుత్వ భూమిని కేటాయించాలని, రోడ్డు నిర్మాణం పనులను త్వరగా చేపట్టేందుకు అధికారులను ఆదేశించాలని మంత్రికి విన్నవించామన్నారు. ఆయన



సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మాజీ కోఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్శిటీలో డాక్టరేట్ సాధించిన కొత్త గోల్కొండ తండా గ్రామానికి చెందిన గిరిజన వాసి -డాక్టర్. బానోత్ బాల సుబ్రమణ్యం.

**కోదాడ ఆగస్టు 02 ( క్రైమ్ మిర్రర్ ) :** సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, కొత్త గోల్ తండా గ్రామానికి చెందిన బానోతు కోట, లక్ష్మి (లేటు) వారికీ జన్మించిన డాక్టర్. బానోతు బాలసుబ్రహ్మణ్యం ,యూనివర్సిటీ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లో "ఇంటర్ హార్మోనిక్ కరెంట్ కంపెన్సేషన్ యూజింగ్ బ్యాక్ స్టెప్పింగ్ కంట్రోల్ స్ట్రెటజీ ఫర్ గ్రిడ్ కనెక్టెడ్ డీజీ యూనిట్" టాపిక్ మీద పరిశోధన( రీసెర్చ్ ) చేయటం జరిగింది,సూపర్వైజర్ ప్రొఫెసర్ ఎం. బాలసుబ్బారెడ్డి, కో.సూపర్వైజర్ జి. మల్లేశం సహాయం తో పరిశోధన పూర్తి చేయటం జరిగింది. ఇంత మంచి యూనివర్సిటీ లో డాక్టరేట్ వచ్చినందుకు నాకు చాలా ఆనందం గా ఉందని అదేవిధంగా పిహెచ్డీ అడ్మిషన్ తీసుకున్న రోజే అమ్మను(లక్ష్మి) కోల్పోయాను అని, మాది చాలా నిరుపేద కుటుంభం, అమ్మ కూలి పనులకు పోయి ఎంతో కష్ట పడి నా చదువుకు కావలిసిన బుక్స్ సమాకూర్చేది.గవర్నమెంట్ స్కూల్ నుండి పి హెచ్ డి వరకు ప్రోత్సహించినందుకు అమ్మ కి జీవితాతం రుణపడి ఉంటానని, ఈ గౌరవప్రదమైన డాక్టరేట్ ను అమ్మకే అంకితం చేస్తున్నాని, అదేవిధంగా ప్రొఫెసర్.మంగు నాయక్ వైస్ ప్రిన్సిపాల్,



పరిశోధనలో సలహాలు, సూచనలు ఇచ్చినదుకు వారికీ మరియు నా కుటుంభం తరుపున నాకు సపోర్ట్ గా ఉన్నా అక్క,బావ, దారవత్ సుశీల, రామ. అన్న, వదిన,బానోవత్ రవి నాయక్, సుచిత్ర, అదేవిధంగా నాతో తోడుగా పరిశోధన సమయంలో సపోర్ట్ గా నిలిచినా నా భార్య బానోతు జ్యోతికి, పిల్లలు, అరుష్ నాయక్, రుద్రభవేష్ అందరికి పేరు పేరు నా నాయొక్క హృదయ పూర్యక నమస్కారాలు అని డాక్టర్.బానోతు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై బీసీల గురి..!

2019 పంచాయతీ ఎన్నికల్లో బీసీలు తమ ప్రాతిని ?థ్యాన్ని పెంచుకున్నారు. అప్పుడు జరిగిన స్థానిక సంస్థ ల ఎన్నికల్లో ప్రభుత్వం కేవలం 22 శాతమే రిజర్వేన్లు క ల్పించినప్పటికీ జనరల్ స్థానాల్లోనూ పోటీ చేసి బీసీలు సత్తాచారు. 2019లో జిల్లాలో 311 గ్రామ పంచాయ తీ లకు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. వీటిలో బీసీ రిజర్వ్డ్ పంచాయతీలు 49 ఉన్నాయి. అవి పోను జన రల్ స్థానాల్లోనూ బీసీలు 83 స్థానాల్లో గెలిచారు. కాగా ఆ ఎన్నికల్లో మొత్తం 132 పంచాయతీలను బీసీలు గెలి చి సత్తా చాటారు. అలాగే జిల్లాలోని 130 ఎంపీటీసీ స్థా నాలకు గాను 13 స్థానాలు బీసీలకు రిజర్వ్ అయ్యాయి. వాటికి అదనంగా జనరల్ స్థానాల్లోనూ 38 సీట్లను బీసీ లు గెలుచుకున్నారు. మొత్తంగా ఎంపీ టీసీ స్థానాల్లో 51 సీట్లు గెలిచిన బీసీలు తమ ఆధిపత్యం కొనసాగించా రు. అలాగే జిల్లాలో 16 జడ్పీటీసీ స్థానాలకు గాను బీసీ రిజర్వేషన్ స్థానాలు రెండు ఉన్నాయి. ఇవి పోను జనరల్ స్థానాల్లో నాలుగింటిని బీసీలు గెలచుకోగా మొత్తంగా ఆరుగురు బీసీలు జడ్పీటీసీలుగా ఎంపిక య్యారు. కేవలం 22 శాతం రిజర్వేషన్‌తోనే గత ఎన్నిక ల్లో సత్తాచాటిన బీసీలు, ఈసారి దాదాపు రెట్టింపు స్థా నాలు రిజర్వ్ అయ్యే అవకాశం ఉండటంతో... చట్ట సభ ల్లో తమ ప్రాతినిథ్యం మరింతగా పెంచుకోవాలనే కు తూహలంతో ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా బీసీలు తమ కోటాను మించి గత ఎన్నికల్లో విజయం సాధించగా, రాబోయే ఎన్నికల్లో కూ డా అదే ఒరవడి కొనసాగించేదుకు సన్నాహాల్లో ఉన్నా రు. జిల్లా వ్యాప్తంగా ఈ సారి 306 గ్రామ పంచాయ తీలు (మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 5 పంచా యతీలు విలీనం అయ్యాయి) ఉండగా జనరల్ కోటాలో నూ తమ పట్టు బిగించేందుకు బీసీలు ఇప్పటి నుంచే సాధ్యా సాధ్యాలపై కసరత్తు ప్రారంభించారు. జిల్లాలోని జనాభాలో 56 శాతానికిపైగా బీసీలు ఉండడంతో అత్య ధిక స్థానాలను కైవసం చేసుకునే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభు త్వం 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు గట్టి ప్రయత్నమే చేస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తోంది. ఆర్డినెన్స్ మార్గంలో రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు మంత్రి వర్గం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మండలం, జిల్లా, రాష్ట్ర యూనిట్లుగా రిజర్వేషన్లు కల్పించేందుకు ప్ర భుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు పంచాయ తీరాజ్ చట్టం- 2018కి సవరణలు కూడ చేపట్టబోతోంది.




# ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా బోర్డు పాతిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని స్థానికి స్మశాన వాటిక దారి పక్కన గల సర్వే నెంబర్ 220 లోని ప్రభుత్వ బూమి కబ్జా కాకుండా రెవెన్యూ, ఇరిగేశన్ శాఖ అధికారులు శనివారం నాడు హెచ్చరిక బోర్డును పెట్టారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గతంలో శంకర్ పల్లి మండల ఎమ్మార్వో గా పని చేసిన వి.వసంతకుమారి ఈ ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా బోడ్డు పెట్టడం జరిగింది. కాగా గత ఆరు నెలల క్రితం అక్కడి ప్రభుత్వ బోర్డును సదరు వ్యక్తులు తొలగించడంతో, మల్లీ అధికారులు శనివారం నాడు పెట్టడం జరిగింది. ఒక పక్క ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్ స్థలాలలను రక్షించాలని హైడ్రా అధికారులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో స్థానిక అధికారులు చర్యలు తీసుకున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారి సుప్రియ, ఇరిగేషన్ ఏఈ గోపీనాథ్, స్థానికి వర్క్ ఇన్ స్పెక్టర్ లింగం, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక తీగల వాగు, గొల్ల వాగు, మూసీ నది పరివాహక ప్రాంతాలలో ఉన్న అక్రమ షెడ్లను కూడా హైడ్రా, స్థానిక అధికారులు తొలగించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# ఆర్థిక ఇబ్బందులతో మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్య



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఆర్థిక ఇబ్బందులతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మీర్పేట్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మనిషా వయసు 28 గత నెల 25న ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగడం జరిగిందని, గుర్తించిన భర్త సుధాకర్ వెంటనే అపోలో డిఆర్డిఓ హాస్పిటల్ లో చేర్పించడం జరిగిందని మెరుగైన వైద్యం కోసం అదే రోజు కేర్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగిందని చికిత్స పొందుతూ శనివారం నాడు మృతి చెందడం జరిగిందని, మృతురాలి తండ్రి కృష్ణ తన కూతురు ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్యకు పాల్పడిందని ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# అక్షర జ్ఞానం లేనోళ్లు ముఖ్యమంత్రులు కాలేదా..?

- జర్నలిస్టులను విమర్శించడం ముఖ్యమంత్రికి తగదు.
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** కొందరు జర్నలిస్టులు పని పాట లేక రోడ్ల మీద తిరిగే చిల్లర వెధవలని వాళ్ళను చూస్తే దిగి పల్ల పల్ల కొట్టాలని పిస్తుందని అ ఆ లు, ఏబీసీడీలు రానివారు కూడా జర్నలిస్టు ముసుగులో చలామణి అవుతున్నారని జర్నలిస్టులను వాడు వీడు అంటూ ఏకవచనంతో సంబోధించడం ముఖ్యమంత్రికి తగదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా ఆరు గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక 100 రోజులు అని ఏడాదిన్నర గడిచిన హామీల అమలు ఏదని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల పక్షాన ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి జీర్ణించుకోలేక జర్నలిస్టుల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక సాయుధ పోరాటంతోనే తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన సీతక్క మంత్రి కావచ్చు, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిషేధం విధించిన గద్దర్ పేరిట అవార్డులు ప్రకటించవచ్చు, అ ఆ లు ఏబీసీడీలు రాని టంగుటూరి అంజయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి కావచ్చు, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయమని ప్రశ్నించే పత్రికల మీద యూ ట్యూబ్ ఛానెళ్ల మీద అక్కసు వెళ్లగక్కడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల సమస్యలను వెలికితీసే ప్రతి ఒక్కరు జర్నలిస్టులేనని అన్నారు. ప్రజల హక్కులు కాలరాయబడుతున్నపుడు ప్రశ్నించే ప్రతిఒక్కరు జర్నలిస్టేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చడానికి ప్రజల సమస్యలను ప్రతిపక్షాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే ప్రతివాడు జర్నలిస్టు అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని అన్నారు. నైతిక విలువలతో నిజమైన వార్తలను ప్రసారం చేసే సామాజిక మాధ్యమాలు నేటి సమాజంలో ఎంతో అవసరమని అధికారంలో ఉన్న పార్టీకి కొమ్ము కాసి వార్తలు రాయడం మానుకోవాలని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. చట్టసభల్లో చట్టాలు చేసేవారికే విద్యార్హతలు అవసరం లేనప్పుడు పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సమాజాన్ని ప్రభావితం చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండేవారు ప్రతి ఒక్కరు జర్నలిస్టుల లాంటి వారేనని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు కొత్తూరి బాబు, తోడేటి గట్టయ్య, కోట మల్లేశం మండల నాయకులు బోగ లతీష్, అంకం అనిల్ పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్

**నా ఎన్నిక కు సహకారం అందించిన అందరికి ధన్యవాదములు....**

**నా బాధ్యత ను పార్టీ కోసం శాయ శక్తుల కృషి చేస్తాను....**

**కొర్ర గౌతమి - రామ్ సింగ్ నాయక్...**



**దేవరకొండ టౌన ఆగష్టు 02 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ మండలం మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి- రాంసింగ్ నాయక్ ఎన్నికైనారు ఈమేరకు శుక్రవారం యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి. రాష్ట్ర ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ లు ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా యువజన కాంగ్రెస్ నిర్వహించిన ఇందిరా ఫెలో. శక్తి అభియాన్ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు. నియామకం చేసినట్లు తెలిపారు. కాగా మొన్నటి వరకు గౌతమి మైనంపల్లి ఎంపీటీసీగా కొనసాగుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మైనంపల్లి లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గౌతమి భర్త రాంసింగ్ నాయక్ ఎమ్మెల్యే బాలునాయక్ కి ప్రధాన అనుచరీడుగాఉన్నారు తన ఎన్నికకు సహకరించిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ కి. ఇంచార్జ్ కృష్ణ అలువరు కి.శక్తి అభియాన్ ఇంచార్జ్ మనీష్ శర్మ కి. రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ కి.ఇంఛార్జి ఖాలీద్ కి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కి. శక్తి అభియాన్ రాష్ట్ర ఇంఛార్జి సౌజన్య కి.శివాలాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# చదువుల ఒత్తిడితో పాఠశాల నుంచి పారిపోయిన బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చిన బాలనగర్ సీఐ






**బాలానగర్, ఆగస్టు 02 (క్రైమ్ మిర్రర్) :** చదువుల ఒత్తిడిని తట్టుకోలేక పాఠశాల నుంచి పారిపోయిన ఓ 12 ఏళ్ల బాలికను బాలానగర్ సీఐ నర్సింహా రాజు రక్షించి ఆమె తల్లికి అప్పగించారు. ఈ సంఘటన శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం చింతల్ చెరుకుపల్లి కాలనీకి చెందిన శివారెడ్డి, నాగలక్ష్మి దంపతుల కుమార్తె చంద్రిక (12), లిటిల్ స్కాలర్ హైస్కూల్లో 6వ తరగతి చదువుతోంది. శనివారం ఉదయం తల్లిదండ్రులు పనికి వెళ్లగా చంద్రిక స్కూల్‌కు బయలుదేరింది. అయితే సరిగా మార్కులు రావడం లేదని ఉపాధ్యాయులు మందలించడంతో మనస్తాపం చెందిన బాలిక స్కూల్‌కు వెళ్లకుండా ఒంటరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న సీఐ నర్సింహా రాజు ఫుట్‌పాత్‌పై రోదిస్తూ వెళ్తున్న బాలికను గమనించి ఆపారు. ఆమెతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాలిక తల్లి నాగలక్ష్మిని పిలిపించి, బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లికి అప్పగించారు. సీఐ నర్సింహా రాజు సమయస్ఫూర్తితో వ్యవహరించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# చిట్యాలవాసి దశరథకు పిహెచ్ డి ప్రధానం చేసిన ఉస్మానియా యూనివర్శిటీ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల వాసి ఉండ్రాతి దశరథకు ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్ డి ప్రధానం చేసింది. నిజామాబాద్ జిల్లా లోని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అసిస్టంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఉండ్రాతి దశరథకు ఎంతో పుతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ జె. లక్ష్మన్ నాయక్ పర్యవేక్షణలో " ఇన్వెస్టిగేషన్ ఆన్ ఎర్త్ మెటల్ అయాన్స్ సబిస్టిట్యూషన్ ఎఫెక్ట్స్ ఆన్ ది స్ట్రక్చరల్, ఆర్టికల్, ఎలక్ట్రికల్, మాగ్నెటిక్ మరియు ఫోటో క్యాటంటిక్ ఆక్టివిటి ప్రాపర్టీస్ ఆఫ్ జింక్-మెద్నీషియమ్ స్పినల్ ఫెరైట్స్" అనే అంతుపై చేసిన పరిశోదనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయము పిహెచ్ డి పట్టాను ప్రధానం చేసింది. నల్గొండ జిల్లాలో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన ఉండ్రాతి యాదమ్మ, ఎల్లయ్య దంపతుల పెద్దకుమారుడైన ఉండ్రాతి దశరథ ఎస్ఎస్ సి లో మండల ర్యాంక్ సాధించారు. డిగ్రీ మరియు పిజీ లలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డిస్టింక్షన్ ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ తల్లితండ్రుల ప్రోత్సాహం ఎనలేనిదన్నారు. కుటుంబ సభ్యులకు. మిత్రులకు, సహెూద్యోగులకు, ప్రత్యేకంగా కళాశాల తను పనిచేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డా.టి. పెద్దన్న కి, అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన శ్రేయోభి లాషులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. దశరథను కుటుంబ సభ్యులు, కళాశాల సిబ్బంది, మిత్రులు పలువురు అభినందనలు తెలిపారు.

# అస్వస్థకు గురైన శంకర్ రెడ్డి అమోర్ ఆసుపత్రిలో హఠాత్ మరణం

**సంతాపం తెలిపిన అరుణ్ గురు స్వామి, వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, ఆగస్టు 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ అంజయ్య నగర్ లో నివాసముంటున్న పంచ గిరీష భక్త సమాజ్ సభ్యులు మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి శిష్యుడు శంకర్ రెడ్డి స్వామి శనివారం తీవ్ర అస్వస్థతకు గురై గుండెపోటుతో అమోర్ హాస్పిటల్ లో హఠాత్ మరణం (అకాల మరణం) చెందారు. విషయం తెలిసిన వెంటనే అఖిలభారత అయ్యప్ప స్వామి భక్త సంఘం అధ్యక్షులు మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అమోర్ హాస్పిటల్ ను సందర్శించి శంకర్ రెడ్డి పార్థివ దేహాన్ని చూసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి శంకర్ రెడ్డి అకాల మరణం పట్ల చింతిస్తూ సానుభూతి ప్రకటించి సంతాపం తెలియజేశారు.





## రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులలను ప్రజలకు వివరించాలి

- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు సమర్థవంతంగా పని చేయాలని పార్టీ వాణిని ప్రజల్లో బలంగా వినిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలతో కూకట్ పల్లి నియోజకవర్గ శ్రీహేమదుర్గా భవన్ లో గల కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా ప్రజలకు చేరుతుందని అలాంటి మీడియాను ఒక ఆయుధంలా ఉపయోగించి పార్టీ వాయిస్ ను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అయన కమిటీ సభ్యులు నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు. త్వరలోనే నియోజకవర్గానికి సంబంధించి కొత్త కమిటీని నియమిస్తామన్నారు.

## అల్ ఇండియా క్లాసికల్ డాన్స్ పోటిల్లో ధ్వితీయ స్థానంలో ప్రదీక్ష

- శాలువాతో సన్మానించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్టు 02 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీ లో నివాసముండే వినోద్, వరలక్ష్మి దంపతుల కుమార్తె ప్రదీక్ష కేరళ రాష్ట్రంలో జరిగిన అల్ ఇండియా క్లాసికల్ డాన్స్ పోటిల్లో ధ్వితీయ స్థానంలో నిలిచిన సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చిన్నారిని శాలువతో సన్మానించి అభినందించారు. మానసా స్కూల్ ఆఫ్ డాన్స్ అకాడమీ ప్రణవి మేడం సహకారంతో చిన్నారి ప్రదీక్ష ఈ ఘనత సాధించడం జరిగిందని తల్లితండ్రులు తెలియచేసారు. కార్యక్రమంలో జగదీష్, మోజెస్, సత్యనారాయణ, లింగం, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి






- స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల చదువులు ముందుకు పోయేది ఏట్లా?....
- ఎస్ ఎఫ్ ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

**దేవరకొండ టౌన్ ఆగష్టు 02 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర దేవరకొండకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8158కోట్ల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్య తరగతి విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం శాఖామంత్రి ఉన్నా గానీ విద్యాశాఖ మంత్రి లేని కాంగ్రెస్ క్యాబినెట్ రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని ఎన్నికల సందర్భంగా గోప్ప గోప్ప ప్రసంగాలు చేసిన ముఖ్యమంత్రి కి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువు ఆగిపోవడానికి కంకణం కట్టుకొని గత బి ఆర్ ఎస్ మాదిరిగానే స్కాలర్షి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే గత ప్రభుత్వానికి పట్టిన గట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు ముఖ్యమంత్రి క్యాబినెట్లో మినిస్టర్ పోస్ట్ అడగట్లేదని విద్యార్థులకు రావాల్సిన హక్కులు మాత్రం అడుగుతున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను అధ్యయనం చేయడం కోసం చేస్తున్న ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర అనంతరం ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను కూడగట్టి పాలక ప్రభుత్వం పైన సమరశీల పోరాటాలు నిర్వహించి విద్యార్థుల హక్కులను సాధిస్తామని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పునాదులు కలుగుతాయని విద్యార్థులతో పెట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ విధంగా ఉంటుందో గత చరిత్రలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని అన్నారు.రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసం విద్యార్థులు పై చదువులకు పోవాలంటే ప్రయివేటు కళాశాలలో ఫీజులు కట్టాలంటు ఫీజులు కడితేనే సర్టిపికేట్లు ఇస్తామని పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచనలు చేసి బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్,బుడిగ వేంకటేష్, స్పందన,కోరే రమేష్,ముక్కు రవిందర్, రాకేష్ గణేష్,జగన్, నాయక్,వీరన్న,శివ,గంగా దర్, మణీత్, తదితరులు పాల్గొన్నారు...

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా – జిల్లా మాత శిశు ఆరోగ్య కేంద్రము సందర్శన





**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలో జగిత్యాల రూరల్ మండలంలోని అంబారిపేట గ్రామ అంగన్వాడి సెంటర్ లో మరియు హస్నాబాద్ అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1వ తేదీ నుంచి7 వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలపడం జరిగింది. పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంట లోపు ముర్రుపాలు తాగించాలి అని, ఈ ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని మరియు బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి ఆరు నెలలు దాటిన తర్వాత అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తో పాటు ఇంటిలో తయారు చేసిన అన్నము ఉడికించి నెయ్యి వేసి తినిపించవలెనని రెండు సంవత్సరంల వరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. జగిత్యాల జిల్లా మాతా శిశు కేంద్రాన్ని సిడిపిఓ మరియు సూపర్వైజర్లు సందర్శించి తొమ్మిది నెలలు నిండిన గర్భిణీ లకు నిన్న డెలివరీ అయిన బాలింతలకు పుట్టిన గంటలోపు పాలు పట్టించవలెనని మురుపాలలో శక్తి రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఎక్కువగా ఉంటుందని బిడ్డకు అది మొదటి టీకా అని పాలలో కొలస్ట్రం అనే విటమిన్ ఉంటుందని లాక్టోజ్ అని తీయని తల్లి పదార్థం ఉంటుందని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ప్రేమ అనుబంధం పెరుగుతుందని ఆరోగ్యం మరియు తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ఏ పదార్థాలు ఇవ్వరాదని బిడ్డ కోరి నన్ను సార్లు పాలు ఇవ్వవలెనని తల్లి ఎప్పుడు బిడ్డకు కూర్చుని మాత్రమే పాలు ఇవ్వాలని గర్భవతులు బాలింతలు ప్రతిరోజు వారి ఆహారంలో ఆకుకూరలు పప్పు ధాన్యాలు కూరగాయలు గింజ ధాన్యాలు పండ్లు గుడ్డు పాలు తీసుకోవాలని మాతా శిశు కేంద్రంలో గర్భవతులకు బాలింతలకు వాళ్ళ భర్త లకు అత్తలకు అమ్మలకు కుటుంబ సభ్యుల కు అవగాహన కలిగించినది ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత, సూపర్వైజర్స్ నిర్మల, స్వరూప రాణి కవిత రాణి అంగన్వాడి టీచర్ లు, ఆయాలు, గర్భిణీలు బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం



ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**వనపర్తి క్రై మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెలటూరు గ్రామంలో రూ.2.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కరాష్ట్ర అబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనీ ప్రతి మారుమూల ప్రాంతానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ ఇవ్వటమే ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఇందులో భాగంగానే నేడు మారుమూల గ్రామమైన చిన్నంబావి వెలటూర్ గ్రామంలో ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. దీనితో పాటు కొల్లాపూర్ నియోజక వర్గం పానగల్ మండల పరిధిలో రూ. 49.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి, పానగర్ మండలం జమ్మాపూర్ గ్రామంలో రూ. 2.02 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి నేడు కొల్లాపూర్ లో శంకుస్థాపనలు చేస్తున్నట్లు తెలిపారు. పానగల్ మండలంలో 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభిస్తే అక్కడి నుండి కొత్తగా మరో (15)33/11 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుసంధానం చేయవచ్చున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కోడేరు మండలంలోని మైలారం, మాచుపల్లి, పస్పుల, పెద్దకొత్తపల్లి మండల పరిధిలో వెన్నంచర్ల, మరికల్ గ్రామాలకు సంబంధించిన మరో 4 సబ్ స్టేషన్లకు కొల్లాపూర్ లో శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వెలటూర్ గ్రామంలో రూ. 2.2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ ద్వారా 3 ఫీడర్ల తో 950 బోరుబావులు, 600 డొమెస్టిక్ కనెక్షన్లు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. మూడు ఫీడర్ల కింద 6 గ్రామాలు వెలటూర్, చిన్న మహదేవ్, అయ్యవారిపల్లి, కాలూరు, వెంకటంపల్లి, సోలీపూర్ గ్రామాలకు మూడు ఫేజ్ ల నాణ్యమైన విద్యుతు అందనుంది. ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయి అని అన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫారుకి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఇంచార్జి సుబ్రమణ్యం, టి.జి.ఎస్.పి.డి.సిఎల్ ఎస్. ఈ యు. బాలస్వామి, డి. ఈ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, జూపల్లి అరుణ్, రాజేంద్ర ప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయా నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ మాజీ వైస్ ఎంపీపీ విరాళాలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** కడ్తాల్ మండల కేంద్రంలోని ముదిరాజుల ఆరాధ్యదైవమైన అపర్ణ పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్ట్ ద్వారా రూ.1,50,000లు నగదు విరాళాల అందించగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.2,50,000 లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం భవ్యంగా సాగాలని, భక్తులంతా ఐక్యంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఆలయం ముదిరాజుల సమాజ ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా నిలవాలని కోరారు. కడ్తాల్ దైవాభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం కమ్యూనిటీ పెద్దలు మాట్లాడుతూ.. పెద్దమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు ముదిరాజులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం జర్పుల దశరథ్ నాయక్, ఆనంద్ చేసిన సహకారం పలువురికి ఆదర్శంగా కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము అధ్యక్షులు కేశని యాదయ్య ముదిరాజ్, బోల సత్యనారాయణ, బాలయ్య, బుచ్చయ్య, మిగడి జంగయ్య, రాఘవేందర్, హెచ్ఆర్ మహేష్, నర్సింహా, శేఖర్, కృష్ణ, రమేష్, లాయక్ అలీ, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు.

## తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం.

రోగ నిరోధక శక్తికి తల్లి ముర్రుపాలు తప్పనిసరి

ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టించడం వల్ల, బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ముమ్మడి యశోద అన్నారు. మండలంలోని తుమ్మడపల్లి అంగన్వాడి కేంద్రంలో, శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, తల్లిపాలు అమృతంతో సమానమన్నారు. శిశువులో రోగ నిరోధక శక్తి పెరిగి, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లి ముర్రుపాలు తాపాలన్నారు. ఇలా ఆరు నెలల పాటు శిశువుకి తల్లిపాలనే ఇవ్వాలని ఆమె తల్లులకు సూచించారు. సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. అనంతరం బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు.




# దేవాలయాలు చరిత్రకు ఆనవాలు



ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి:** దేవాలయాలు మన చరిత్రకు ఆనవాళ్ళు అని దేవాలయాల వల్ల గ్రామ పూర్వ చరిత్ర మనకు తెలుస్తుందని వాటిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని లింగసానిపల్లి గ్రామంలో పునర్నిర్మాణంలో ఉన్న శివాలయం రామాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని అన్నారు. దేవాలయాలు పునర్నిర్మాణాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విలువైన సంపద అని, వీటిని కాపాడుకోవడం మన బాధ్యత అని, సమాజంలో భక్తి భావం, శాంతిని పెంచే గొప్ప మార్గాలు దేవాలయాలు అని అన్నారు. లింగసానిపల్లి గ్రామం శివాలయ, రామాలయ దేవాలయ నిర్మాణం చాలా పెద్ద ఎత్తున గొప్పగా చేపట్టడం సంతోషకరమని చెప్పారు. దేవాలయ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాలయాల అభివృద్ధికి నియోజకవర్గ వ్యాప్తంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తున్నారని, మా గ్రామంలో దేవాలయాన్ని సందర్శించి, అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు తెలిపారు. ఆంజనేయస్వామి ఆశీస్సులతో గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సంగెం రాములు, శేఖర్ రెడ్డి, వినోద్ రెడ్డి, భృంగి కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు, సత్యం, శ్రీనివాసాచారి, మల్లయ్య, మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలుస్తున్న అంతంపేట పాఠశాల

**గట్టుపల్(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని అంతంపేట ప్రాథమిక పాఠశాలలో తాజాగా, విద్యార్థుల సంఖ్యలో రెట్టింపు వృద్ధిని సాధించి ఆదర్శంగా నిలుస్తుంది. గత ఏడాది కేవలం 47 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ పాఠశాల, ప్రస్తుతం 91 మంది విద్యార్థులు చేరారు. ఈ విజయానికి ప్రధాన కారకులైన ఉపాధ్యాయుల సామర్థ్య ప్రయత్నాలను ప్రజలు కొనియాడుతున్నారు. వారు ఇంటింటికి వెళ్లి విద్యాపరమైన అవగాహన, బడిలోని వసతుల వివరాలు తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. వారి కష్టానికి, కృషికి మంచి ఫలితం దక్కిందనే చెప్పుకోవాలి. పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లు, శుద్ధ త్రాగునీరు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, పరిశుభ్రమైన ఆవరణ పిల్లల రాకకు ఆహ్వానం పలుకుతోంది. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయులు ఐతరాజు నాగయ్య తెలియజేస్తూ, గ్రామస్తులంతా తమ పిల్లలను బడిలో చేర్పించేందుకు ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు. మానవతా విలువలతో కూడిన బోధనతో పాటు, విద్యార్థులు గైర్హాజరైతే, తల్లిదండ్రులకు వెంటనే చరవాణితో సంప్రదించడమే కాకుండా, ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకొని పిల్లలను పాఠశాలకు తోలుకొస్తారు. మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులే ముందుగా తిని, నాణ్యత తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థులకు వడ్డిస్తున్నారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ, అదనపు తరగతులు నిర్వహణ, ప్రతి విద్యార్థి పుట్టినరోజును పాఠశాలలో జరపడం, ఉపాధ్యాయులే అట్టి ఖర్చును భరించటం విద్యాబోధనపై వారికున్న బాధ్యతను తెలియజేస్తుంది. గోడలపై



తెలుగు వర్ణమాలతో చిత్రాలు వేసి, ఆ చిత్రాల ద్వారా బోధిస్తున్న ఉపాధ్యాయులు పిల్లల్లో ఆసక్తిని పెంచుతున్నారు. ఈ ప్రయోగాత్మక పద్ధతులు విద్యకు కొత్త ఒరవడిని చూపిస్తున్నాయి.

### ప్రధానోపాధ్యాయుడికి తల్వార్ తాత ఘన సన్మానం

ప్రధానోపాధ్యాయులు అయితరాజు నాగయ్యను, యూట్యూబ్ ఛానల్ తల్వార్ తాత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తల్వార్ తాత మాట్లాడుతూ, ఇలాంటి ఉపాధ్యాయులు బడికి మాత్రమే కాదు, సమాజానికే గౌరవాన్ని తీసుకొస్తారన్నారు. నాగయ్య విద్యా వ్యవస్థకు మానవీయత, క్రమశిక్షణ, నైతికత కలగలిపిన విద్యను అందిస్తూ, అంతంపేట పాఠశాల నూతన ఆశలకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఎర్ర సాయి కుమార్ గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.



## సీనియర్ జర్నలిస్టు కర్నె రవికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**సంస్థాన్ నారాయణపురం:, ఆగష్టు 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కర్నె రవికుమార్ 30వ వర్ధంతి వేడుకలను ఆయన స్మారకం వద్ద ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,ఆయన కుటుంబ సభ్యులు విచ్చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీహరి, ఏర్పుల అంజమ్మ, నాయకులు%ఖు% రాచకొండ రవి, కొండగిరి, శ్రీరాములు నరసింహ, వడ్డేపల్లి రాములు సాగర్, పాశం కృష్ణ,తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, ఉప్పల శ్రీను, గుండమల్ల సతీష్, చిలువేరు ముత్యాలు, వెంకులు, శంకర్,ఎర్రోళ్ల లింగస్వామి, బొమ్మనగొని రమేష్, పత్రికా విలేకరులు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్నేహం -జీవితానికి వెలకట్టలేని నిధి

**ఆగస్టు తొలి ఆదివారం - ఫ్రెండ్‌షిప్ డే ప్రత్యేకం**




**అనంతపూర్, ఆగష్టు 02(క్రైమ్ మిర్రర్):** ప్రపంచవ్యాప్తంగా జూలై 30ను అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటారు. అయితే మనదేశంలో మాత్రం ఆగస్టు తొలి ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేగా జరుపుకోవడం పరిపాటి. ఇది మన జీవన ప్రయాణంలో తోడుగా నిలిచే స్నేహితుల్ని గుర్తు చేసుకునే అపురూప సందర్భం. స్వార్థంతో నిండిన యుగంలో %-% ఓ మంచి మిత్రుడి సాంత్వన గొప్ప వరం ఈ పోటీ ప్రపంచంలో మానవ సంబంధాలు అన్నీ స్వార్థంలో చిక్కుకుపోయి పోయి, లాభ నష్టాల లెక్కలతో నడుస్తున్న ఈ రోజుల్లో... ఎలాంటి రక్త సంబంధం లేకున్నా, నీ బాధలో నీతో ఉండే, నీ విజయాల్లో నిజంగా సంతోషించే, నీ బలహీనతలను గుర్తించి మార్గనిర్దేశం చేసే వ్యక్తి అతనే నిజమైన స్నేహితుడు..నీకు జీవితంలో ఎన్ని పరిచయాలున్నా. నిన్ను అర్థం చేసుకునే ఒక్క పరిచయమే నీ జీవితానికి వెలుగునిస్తుంది అలాంటి పరిచయమే స్నేహం స్నేహం అంటే మాటలు కాదు నమ్మకం నిబద్ధత నిజమైన స్నేహితుడు అంటే, బాధల్లో నీతో ఉండేవాడు నీ విజయాన్ని నిస్వార్థంగా లేకుండా ఆనందించే వాడు నీ బలహీనతల్ని బలంగా మార్చే మార్గదర్శి, నీ తప్పులను సూటిగా చెప్పగల ధైర్యవంతుడు, అటువంటి స్నేహితులే మన జీవితంలో అసలైన ఆస్తులు. చరిత్రలో నిలిచిన కొన్ని చిరస్మరణీయ స్నేహాలు కృష్ణుడు కుచేలుడి స్నేహం ఆపద్భాందవ స్నేహానికి ప్రతీకగా నిలుస్తుంది . రాముడు హనుమంతుడు బంధం , స్నేహం,భక్తి, నిబద్ధత, విశ్వాసానికి అద్దం పడుతుంది. కర్ణుడు ఎంత శక్తివంతుడు అయినా , ధర్మ బద్దతః ఉన్నవాడు అయినా దుర్యోధనుడుతో స్నేహం చేయడం వలన చెడు స్నేహానికి గుర్తుగా నిలిచిపోయాడు, దీని ద్వారా నువ్వు ఎంత మంచివాడివి అయినా నీ చెడు స్నేహాల వలన నీ వ్యక్తిత్వం అంచనా వేయబడుతుంది అనేది తెలుస్తుంది . నేటి కాలంలో స్నేహంపై నమ్మకం ఎందుకు సన్నగిల్లుతుంది చాలా మంది స్వార్థ ప్రయోజనాల కోసం చేసే స్నేహాలుతోటి మిత్రుల విజయాన్ని చూసి అసూయ పడే మిత్రులు, వారి బలహీనతలపై హేళన చేసే వారూ,అభివృద్ధికి స్నేహితుల ఉన్నతికి అడ్డుపడే తత్వం కలిగిన వారు ఇలాంటి స్వార్థపు స్నేహం, నమ్మక ద్రోహం వల్ల నేటి యువతలో స్నేహం పట్ల నమ్మకాన్ని దెబ్బతిస్తుంది . అలాంటి బంధాలనుంచి దూరంగా ఉండటం ఎంతో మంచిది



**ఈ ఫ్రెండ్‌షిప్ డే రోజు నిన్ను నువ్వు ప్రశ్నించుకో!**

ఎవరు నీ విజయాన్ని నిజంగా ఆనందిస్తారు?

ఎవరు నీ బలాన్ని గుర్తించి ప్రోత్సహిస్తారు?

ఎవరు నీ ఓటమిలోనూ నీ వెన్నంటే ఉంటారు?

ఎవరు నిన్ను అవసరార్థం కోసం మాత్రమే వాడుకుంటున్నారు?

ఈ ప్రశ్నలకు నిజాయితీగా నీకు సమాధానం తెలిస్తే

నీవు నిజమైన బంధాలను, నిస్వార్థ స్నేహితులను గుర్తించగలవు వారితో నీ జీవిత ప్రయాణాన్ని కొనసాగించగలవు

నువ్వు మంచి మిత్రుడిగా ఎలా ఉండాలి?

నువ్వు మరొకరు జీవితంలో మంచి మిత్రుడిగా ఉండాలంటే

మాటల్లో కాదు చేతల్లో నిబద్ధత చూపాలి

విజయాల్లో, అపజయాల్లో అండగా ఉండాలి

తప్పులు ఎత్తి చూపే దైర్యం వుండాలి స్వార్థం లేకుండా విశ్వాసాన్ని నిలుపుకోవాలి నీకు నిజమైన స్నేహితుడు దొరికితే నీ జీవితం ఓ అందమైన ప్రయాణంగా మారుతుంది. నువ్వు గొప్ప స్నేహితుడివి కాకపోయినా చెడ్డ స్నేహితుడిగా మాత్రం మిగిలిపోకు .. నిస్వార్థ స్నేహితులందరికీ ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు

**జి. అజయ్ కుమార్**

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని డాక్టర్ రిజ్వాన సుల్తానా అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సుభాష్ నగర్ అంగన్వాడి టీచర్ అలివేల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు పట్టడంతో బిడ్డతో పాటు తల్లికి కూడా ఎంతో శ్రేయస్కరమని, బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. బిడ్డలు రోగనిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం జరిగితే సహించం : కొలను శంకర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రిజర్వేషన్ పేరిట బీసీలకు మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి. రిజర్వేషన్ పేరిట బీసీలకు అన్యాయం జరిగితే భారతీయ జనతా పార్టీ తరఫున పోరాడుతామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉండాలని డిమాండ్ చేసిన కొలను శంకర్ రెడ్డి.

# గ్రేస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ ల పంపిణీ

హాజరైన ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు

**వాజేడు, ఆగస్టు 02, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో మండలంలోని మోరుమూరు, బిజినేపల్లి, దూలపురం, ఇప్పగూడెం, గుమ్మడిదొడ్డి, చీకుపల్లి, చేరుకూరు, సారంగపురం, కడేకల్, కృష్ణాపురం, టెకులగూడెం, చంద్రుపట్ల, పెద్దగొల్లగూడెం, పేరూరు కొత్తూరు, చిన్నగొల్లగూడెం, ధర్మవరం, అయ్యవారిపేట గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 5 వందల మంది నిరు పేద విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలను ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు చేతులమీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్



సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద విద్యార్థులకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమని, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 02(క్రైమ్ మిర్రర్):**



నారాయణపురం మండల కేంద్రంలో వర్తక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగరి రఘు, ప్రధాన కార్యదర్శి పాలకుర్ల యాదయ్య, ఉపాధ్యక్షులుగా శికిలమెట్ల వెంకటేశం, కోశాధికారిగా ఇడుకుల్ల సురక్షితం, సహాయ కార్యదర్శిగా తెలంగాణ బిక్షం, కార్యవర్గ సభ్యులుగా రసాల యాదయ్య, ఇడుకుల్ల ప్రేమ్ చందర్, ఉప్పల వెంకటేష్, చిలువేరు శంకర్ చిలువేరు, రమేష్, గౌరవ అధ్యక్షులుగా మురారిశెట్టి వెంకటయ్య, గౌరవ సలహాదారులుగా మొగుదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, చిలువేరు బిక్షం (లారీ) ఎన్నికయ్యారు.

# 9 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు సస్పెండ్

ఆరుగురు ఎంపీవోలకు షోకాజులు జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ఆగస్టు 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లావిధులకు హాజరు కాకుండానే హాజరైనట్లు రికార్డులను చూపించి విధులలో నిర్లక్ష్యం వహించిన 9 మంది పంచాయితీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు శనివారం సస్పెండ్ చేశారు. రామన్నపేట, ఆత్మకూరు, చౌటుప్పల్, మోత్కూరు, గుండాల, నారాయణపురం, మండలాలలో పలువురు పంచాయితీ కార్యదర్శులు సస్పెండైన వారిలో ఉన్నారు అదే విధంగా పంచాయితీ కార్యదర్శులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం చేసిన ఆరుగురు మండల పంచాయితీ అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేశారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిల్లెల్గూడలోని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఇన్వెస్టిచర్ వేడుకలు శనివారం నాడు విజయవంతంగా నిర్వహించుకున్నారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లార్డ్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు అలవాటు చేసుకుంటే జీవితంలో రాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన లార్డ్స్ గ్రూప్ ఆఫ్ వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ తమ ప్రతిభను కనబరుచుకోవడానికి ఇది ఒక మైలురాయి అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత మాట్లాడుతూ విద్యార్థి నాయకులకు మరియు క్యాబినెట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. పాఠశాల డీన్ మిస్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం వారికి ఎంతో స్ఫూర్తిని ఇస్తున్నదని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ఎల్ మరియన్ విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మరియు పేరెంట్స్ కి తమ ధన్యవాదాలు తెలిపారు.

# గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే

**అధికార యంత్రాంగం స్పందించకపోతే తమ హక్కులను,సమస్యలను ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవచ్చు...**

**ప్రజలతో కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో పాల్గొనడం సంతోషంగా ఉంది...**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్...**





**దేవరకొండ టౌన్ ఆగస్టు 02 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** హైదరాబాద్ లోని గాంధీభవన్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో శనివారం రోజు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమం అని అన్నారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలిసి ఉండటం వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని బాలు నాయక్ పేర్కొన్నారు.

# చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించిన కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కమీషనర్ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో 18వ డివిజన్‌లోని మంచన్‌పల్లిలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ వెంకటప్ప, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**నల్గొండ జిల్లా వైద్యఅధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్, శనివారం మర్రిగూడ మండలంలోని 30 పడకల ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించి, అనంతరం వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసారు. గర్భిణీలకు అందిస్తున్న ఆహారం, టీబీ, ముక్త్ అభియాన్ పురోగతి, డయాలసిస్ సెంటర్ పనితీరు, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య కేంద్రంలో ప్రసావాల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి, ఆరోగ్య సూచనలు అందించాలని కోరారు. తల్లి శిశువు మరణాలను తగ్గించాలన్నారు. పాము కాటు, తేలుకాటు, కుక్క కాటుకు మందులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ దీపక్, డాక్టర్ శాలిని, సిబ్బంది పాల్గొన్నారు.

## గుండాల మండలంలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** నకిలీ హాజరు నమోదు చేసి విధులలో నిర్లక్ష్యం వహించిన గుండాల మండలంలోని ఇద్దరు గ్రామపంచాయతీ కార్యదర్శులు తప్పుడు ఫోటోలు అప్లోడింగ్ చేసి అధికారులును తప్పుదోవ పట్టించిన పంచాయతీ కార్యదర్శులు క్రమశిక్షణ చర్యలో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దేవేందర్రావు తెలిపిన వివరాల ప్రకారం ప్రజాదరణ పొందిన అంబాల కార్యదర్శి సైదులు వస్తా కొండూరు పంచాయతీ కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ పై క్రాస్ చెక్ చేయడం వల్ల దొరికిపోవడంతో అధికారులు సీరియస్ సస్పెండ్ చేసినట్లు తెలిపారు.ఐ

### మణికొండ ప్రభుత్వ పాఠశాలకు విరాళం అందజేసిన మణికొండ బీఆర్ఎస్వీ అధ్యక్షులు అజయ్కుమార్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చిన సహాయ సహకారాలు అందించాలని మణికొండ బీఆర్ఎస్వీ అధ్యక్షులు అజయ్కుమార్ అన్నారు. తనవంతు సహాయంగా మణికొండ ప్రభుత్వ పాఠశాలకు 65 వేల రూపాయల విరాళం అందజేశారు. పాఠశాలకు తన సొంత ఖర్చుతో పెయింటింగ్ వేయిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పకు సహాయ సహకారాలు అందజేయడం బాధ్యతగా భావించాలన్నారు. రానున్న రోజుల్లో మరింత సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్వీ అధ్యక్షుడు అజయ్కుమార్, ప్రధాన కార్యాదర్శి సాయితేజలతో కలిసి ప్రధానోపాధ్యాయులు నిరంజన్రెడ్డికి విరాళం అందజేశారు.

## కష్టపడితేనే పదవులు ఆర్ జీ పీ ఆర్ ఎస్ నిర్వాహకులు గంటా వినయ్ నాయుడు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిలుగారాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ (%=+ూ=ూ%)జాతీయ నిర్వాహకులు గంటా వినయ్ నాయుడు మరియు రాష్ట్ర సమన్వయకర్త మహ్మద్ జావేద్ హాజరై సమావేశం అనంతరం పత్రికా పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ...... కష్టపడితే పదవులు తప్పకుండా వస్తాయని అన్నారు. సంస్థాగత నిర్మాణం బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం పనిచేస్తుందని అందులో భాగంగా అన్ని స్థాయిల్లో నూతన కార్యవర్గాన్నీ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటబాబా, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు %ఎ% బాలగంగాధర్ తిలక్,మలీదు వేంకటేశ్వరరావు, కమర్తపు మురళీ,పల్లెబోయిన భారతి చంద్రం,మిక్కిలినేని మంజుల నరేంద్ర,కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,పాకాలపతివిజయనిర్మల శేషగిరి,




గజ్జల లక్ష్మీ వెంకన్న, రావూరి కరుణ సాయిబాబు,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నరాల నరేష్ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావుమరియు జిల్లా లోని బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజి జడ్పీటీసీ లు, మాజి యం పి టి సి లు, మాజి కౌన్సిలర్ లు, ప్రస్తుత మాజి కార్పొరేటర్లు, డివిజన్ అద్యక్షులు,అనుబంధ సంఘ మండల అద్యక్షులు , ముఖ్య నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వాకింగ్ చేయాలి

**-ఖమ్మం నగర ప్రజలకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ పిలుపు**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వయసుతో నిమిత్తం లేకుండా ప్రతిరోజూ ఉదయం ప్రతి ఒక్కరు వాకింగ్ చేయాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం పెవిలియన్ గ్రౌండ్ నందు సీనియర్ నడక సాదకులు వాకింగ్ వ్యాయామం ఓపెన్ జిమ్ లాంటి ఆసనాలు ముగించుకుని అందరూ కలసి ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అనారోగ్య సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అనారోగ్య సమస్యల పరిష్కారానికి లక్షల రూపాయలు వెచ్చించి వైద్య శాలల చుట్టూ తిరుగుతూ ఇల్లు గుల్ల చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అనారోగ్య సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం నడక వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని సీనియర్ నడక సాదకులు చెబుతున్నారు. కరోనా వచ్చిన దగ్గర నుండి అనేక మంది గుండె పోటు లాంటి వ్యాధి భారీన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అదేవిధంగా ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి నిండు నూరేళ్ళ జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. అటువంటి వారు సైతం చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మోగా వాకింగ్ జిమ్



లాంటివి చేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని ప్రతి ఒక్కరు ఉదయం కష్టం అనుకోకుండా పైన తెలిపిన విధంగా పాటించాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు ఖమ్మం నగర ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు రావూరి శ్రీనివాస్ గంగవరపు వీరభద్రం మెడికల్ వెంకట్ గాదె లక్ష్మినారాయణ పాటి శ్రీనివాస్ భాస్కర్ రెడ్డి తమ్మినేని రంగారావు వెంకటనారాయణ నెల్లూరి అత్యుతరావు గోళ్ళ రాంబాబు తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్రెడ్డి డిమాండ్ చేశారు. మణికొండ మున్సిపాలిటీలోని మణికొండ భారతీయ జనతా పార్టీ శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కామారెడ్డి డిక్లరేషన్ బీసీ డిక్లరేషన్పై కాంగ్రెస్ కప్పట నాటకంపై బీజేపీ ధర్నాచైక్ ఇందిరాపార్క్లో నిర్వహించిన మహాధర్నాకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బి.రవికాంత్రెడ్డి, మాజీ కౌన్సిలర్ వందననాగేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు జైలక్ష్మి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల, సి.హెచ్.ఇందిరా, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్



సి.సంగీత, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ వెంకటాచిరి, మధు ఓర్స్, సెక్రటరీ రేఖ, ఆనందరావు, ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శివకుమార్, శంకర్సింగ్, వేణు, మణికొండ మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ శివరాంరెడ్డి, శ్రీనివాస్, మున్సిపాలిటీ కోశాధికారి వై.యాదయ్య, బి.శివకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీ ధర్నాకు తరలివెళ్లిన రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం కేటాయిస్తూ చట్టం తీసుకురావడం జరిగిందని కానీ అందులో 10 శాతం ముస్లీంలకు కేటాయించడం సరైన పద్దతి కాదన్నారు. ఈ మేరకు ఇందిరాపార్కు వద్ద జరిగిన ధర్నాకు రాజేంద్రనగర్ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లి సంఘీభావం తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పిన ప్రకారం 42 శాతం బీసీలకు ఇచ్చే వరకు మా ఉద్యమం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీధర్, హరికిషన్ జి, బాబురావు, సోల్కర్‌రెడ్డి, వనితరెడ్డి, బండారి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, తిరుమల్లేష్, మల్లేష్‌చారి, సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, శివమాగాణి, రాజకుమార్యాదవ్, పద్మావతి, సరితరెడ్డి, అంబిక, పర్వతాలుయాదవ్, విజయ్‌యాదవ్, శివ, గోపాల్‌ముదిరాజ్, గణేష్, నాయకులు పాల్గొన్నారు.

## కోకాపేట జ్రెస్టా విల్లాస్‌లో దౌర్జన్యాలు - అద్దెదారులపై సొసైటీ సభ్యుల ఆగడాలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేటలో ఉన్న జ్రెస్టా విల్లాస్‌లో నివసించే అద్దెదారులపై సొసైటీ సభ్యులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అద్దెదారులను బెదిరిస్తూ, ప్రైవేట్ బౌన్సర్లతో అడ్డుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు. ఈ క్రమంలో జరిగిన ఒక వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వివరాల్లోకి వెళ్తే విల్లాలో నివసించే దేశ్ కాంత్ రెడ్డి, తరచు పవర్ కట్ చేయడం, పని మనుషులను ఇంట్లోకి రాకుండా గేటు వద్ద అడ్డుకోవడం వంటి అంశాలపై సొసైటీ సభ్యులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకుడు విక్రాంత్, దేశ్ కాంత్ రెడ్డిపై మీడియా ముందే బూతులు తిడుతూ, దాడికి యత్నించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో జేష్ఠ విల్లాస్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. కమర్షియల్ మీటర్లు ఉండాల్సిన చోట రెసిడెన్షియల్ మీటర్లు పెట్టి, పెద్ద ఎత్తున విద్యుత్ దొంగతనానికి పాల్పడుతున్నారని, దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కోల్పోతోందని ఆరోపణలు ఉన్నాయి. విల్లా వెనుక వైపు ఉన్న ఒక ఎకరం చెరువు భూమిని అక్రమంగా కబ్జా చేసి, అక్కడ స్విమ్మింగ్ పూల్, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నారని బాధితులు తెలిపారు. ఈ ఘటనలపై ఇరు వర్గాల వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. అద్దెదారు దేశ్ కాంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని మీడియా ముందు కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్‌కు ఎదురు లేదు

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీపార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**




**గండిపేట్(క్రైం మిర్రర్):** మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేదని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీపార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత బీసీల రిజర్వేషన్‌లో 10 శాతం రిజర్వేషన్ ముస్లీంలకు కేటాయించడం వ్యతిరేకిస్తు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని నిలదీసి పూర్తిగా బీసీల కోసం రిజర్వేషన్ 42 శాతం కేటాయించాలని ఇందిరాపార్కు వద్ద మహాధర్నాలో రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలను విస్మరిస్తూ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, జోగి రవి, నారగూడెం మల్లారెడ్డి, రావుల భాస్కర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గోదాపాండుయాదవ్, మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, నెల్లుట్ల జగన్, సంతోష్ గౌడ్, బి.నర్సింహ్మా, ఎన్.మురళీధర్‌రెడ్డి, వెంకటరమణగుప్తా, శంకర్‌రెడ్డి, అంజి, కొండల్, రామారావు, ఆదిముల శేఖర్, జి.శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవం

మంది యూజీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకి విశ్వవిద్యాలయ కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ స్నాతకోత్సవంలో పట్టాలు ప్రధానం చేశారు. తొలుత పిజేటిఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వార్షిక నివేదికను సమర్పించారు. విశ్వవిద్యాలయం వివిధ పంటల్లో విడుదల చేసిన వంగడాలు జాతీయస్థాయిలో ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. బోధన, పరిశోధన, విస్తరణల్లో విశ్వవిద్యాలయం బహుముఖ ప్రతిభ కనబరుస్తుందన్నారు. దేశ, విదేశాలకు చెందిన అనేక ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని జానయ్య తెలిపారు. అగ్రి హబ్, ఇతర ల్యాబ్ ల్ని విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఐసీఏఆర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ల తోడ్పాటుతో విశ్వవిద్యాలయాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని జానయ్య వివరించారు.ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డిఏఆర్ఈ) కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో చదివిన ఎందరో వ్యక్తులు నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ స్థానాల్లో ఉండి దేశానికి, రైతాంగానికి సేవలు అందిస్తున్నారన్నారు. ఒకనాడు ఆహార కొరత ఎదుర్కొన్న దేశం నేడు ఆహార ధాన్యాల మిగులు స్థాయికి చేరుకుందని జాట్ అన్నారు. దీనికి శాస్త్ర విజ్ఞానం, ప్రభుత్వాల విధానాలు, రైతుల నిరంతర శ్రమలే దోహదం చేశాయన్నారు. నేడు తెలంగాణ, ఇతర రాష్ట్రాల కారణంగా దేశం వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో నిల్చిందన్నారు. భూగర్భజలాల క్షీణత, భూసార క్షీణత, పర్యావరణ విధ్వంసం, పర్యావరణ మార్పులు వంటి సవాళ్లను నేడు మనం ఎదుర్కొంటున్నామని జాట్ అన్నారు. ఈ సవాళ్లను సమర్ధంగా ఎదుర్కొని 2047 నాటికి "వికసిత్ భారత్" గా రూపాంతరం చెందటానికి అందరూ కృషి చేయాలన్నారు. స్థానిక పంటలను, తృణధాన్యాల పంటలను విరివిగా ప్రోత్సహించాలన్నారు. కొత్త కొత్త అంశాల్లో పరిశోధనలు చేపట్టాలని వ్యవసాయ రంగంలో డేటాని సమర్థంగా వినియోగించుకోవాలని, సహజ సేంద్రియ వ్యవసాయ, అంతర పంటల సాగులపై దృష్టి పెట్టాలని జాట్ సూచించారు. నూతన




నైపుణ్యాల్ని ఉపయోగించుకోవాలని పరిశోధనల్ని రైతుల ముంగిటకు సాధ్యమైనంత త్వరగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో అధునాతన నైపుణ్యాలు, బోధనలకి పెద్దపీట వేయాలని, మానవ వనరుల యాజమాన్యాన్ని సమర్థవంతంగా చేపట్టాలని జాట్ అభిప్రాయపడ్డారు. అదేవిధంగా సంస్థల్లో అవసరమైన సంస్కరణలు చేపట్టి సంస్థలన్ని పూర్తి సమన్వయంతో పనిచేయాలన్నారు. వ్యవసాయ పరిశోధనల్లో పెట్టుబడులు మరింత పెరగాల్సిన అవసరం ఉందని జాట్ అభిప్రాయపడ్డారు. 1965లో నాటి ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జాతికి అంకితం చేసిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం బహుముఖాలుగా విస్తరించడం చాలా గర్వకారణమని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ అభినందించారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లకు దీటుగా పనిచేస్తూ వ్యవసాయ విశ్వవిద్యాలయం తన ప్రయాణాన్ని సాగిస్తుందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఈ మధ్యనే పిజేటిఏయూ, సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా స్మార్ట్, డిజిటల్ వ్యవసాయాల పరిశోధనలకు పెద్దపీట వేస్తూ ఎస్‌బీఐ ఫౌండేషన్ సహకారంతో ఆరిసా ల్యాబ్ ని పిజేటిఏయూ ఏర్పాటు చేస్తుందన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం దేశంలో తొలి పది స్థానాల్లో నిలవనుందని గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు.పిజేటిఏయూ ఈ మధ్య నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం, 'ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు' కార్యక్రమాల వల్ల రైతాంగానికి చాలా మేలు జరిగిందని వివరించారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయులు మధ్య తోపులాట






**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 02:** ఆమె ఒక శాసన సభ్యురాలు. రాజ్యాంగ బద్దంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి. కానీ ఆ నియోజకవర్గంలో ఆమెకు సరైన గౌరవం దక్కడం లేదంటూ ఆమె ప్రతి నిత్యం వార్తల్లో ఉంటుంది. ఆధిపత్య పోరులో ప్రజా సమస్యలు పక్కన పెట్టి కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు అనునిత్యం గొడవలు పడుతున్నారు. దింతో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చేస్తున్న ఆరోపణలు నిజమనిపిస్తుంది. అధికారులు ఎమ్మెల్యే విషయంలో ప్రోటో కాల్ పాటించడం లేదని ఈ సంఘటన తొ తేలిపోయిందనిపిస్తుంది. ఒక మహిళా ఎమ్మెల్యే పదే పదే ప్రోటోకాల్ గురించి మాట్లాడుతుంటే మరి ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనం వహిస్తున్నారు. ఎమ్మెల్యే ప్రతిపక్ష హొదాలో ఉంటే ఆమె ప్రభుత్వ కార్యక్రమాలకు పనికి రాదా..? అంటూ ఈ సంఘటనలు చూసిన వారంతా ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉంటే కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజీ రెడ్డి చేస్తున్నది ఏమిటి .? ఏ అధికారిక హొదా కూడ లేని రాజీ రెడ్డి మంద మార్బలంతొ కారుకు సైరన్ వేసు కోని తానే ఒక ఎమ్మెల్యే గా ఊహించుకుంటూ తిరుగుతుంటే ప్రభుత్వ అధికారులకు కాని, ప్రభుత్వ పెద్దలకు కాని ఎందుకు కనబడుటలేదు. అలాగే రాజిరెడ్డి ఏ రకంగా చూసిన ఏ ప్రభుత్వ పదవి లేదు. కనీసం వార్డు మెంబెర్ కూడ కాదు అలాంటి రాజిరెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలలో ఎలా పాల్గొంటారని నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దానికి తోడు ఎమ్మెల్యే ఎక్కడికి వెలితే అక్కడ కాంగ్రెస్ శ్రేణులు గుమిగూడి ప్రతి కార్యక్రమంలో ఆమెను అవమాన పరచడమే పనిగా పెట్టుకొని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రశ్నించ కుండా అడ్డుకుంటున్నట్టు ఉంది ఈ వ్యవహారం చూస్తుంటే. ఎమ్మెల్యే ఒక మహిల అని చూడకుండా ఆమె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రి గా, తెలంగాణ లొ మహిళ కమిషన్ పర్సన్ గా ఎంతో అనుభవం ఉన్న ఎమ్మెల్యే కి ప్రతి సారి అవమానం జరుగుతుంది. అలాంటి సంఘటన శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కి మరోసారి చేదు అనుభవం ఎదురైంది. ఎమ్మెల్యే పాల్గొన్న కార్యక్రమంలో సీఎం ఫోటోకు పాలాభిషేకం చేస్తూ కాంగ్రెస్ నాయకులు గందరగోళం సృష్టించారు. అదే అదునుగా భావించిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు సీఎం ఫోటోలు చించివేశారు. దింతో అధికారిక కార్యక్రమం కాస్త రాజకీయ యుద్ధభేరిగా మారింది.

ఇరువర్గాల మధ్య చాల సేపు తోపులాట జరిగింది. ఒకానొక సమయంలో ఇరువర్గాల వారు కొట్టుకున్నంత పని చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ బిఆర్ఎస్ నాయకులు స్లొగన్స్ ఇవ్వగా, ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ నాయకులు స్లొగన్స్ చేశారు. దింతో పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను రైతు వేదిక బయటకు పంపిన అనంతరం కార్యక్రమాన్ని అధికారులు సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నేనొక ఎమ్మెల్యేను ప్రజలు ఓట్లతో గెలిచిన వ్యక్తినైనా నాకు అధికారిక హొదా ఉండి కూడా కాంగ్రెస్ నాయకులు ఇంతా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం బొమ్మతోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఈ విషయాన్ని గుర్తించని కాంగ్రెస్ గుండాలు ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. అయినా సీఎం బొమ్మకు పాలాభిషేకం చేయదలచుకున్న వారు కార్యక్రమం అనంతరం చేసిన ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె తెలిపారు. అలాగే దీపం పథకం కింద ఇచ్చే గ్యాస్ సబ్సిడీని ప్రజలకు అందే విధంగా మీ సీఎం గారిని అడిగి సమస్య పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. నర్సాపూర్ నియోజకవర్గంలో చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదని, రైతు బీమా కూడా చాలామంది రైతులకు ఖాతాల్లో పడలేదని, అలాగే గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు సాంక్షన్ అయితే అవి రద్దు చేశారని వాటన్నింటినీ అమలయ్యే విధంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజలకు మంచి జరిగే విధంగా ప్రయత్నం చేయాలి తప్ప, ఎవరో చెప్తే వచ్చి సజావుగా జరిగే కార్యక్రమాల్లో గందరగోళం సృష్టించవద్దని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. కార్యక్రమం అనంతరం ఇరు పార్టీల నాయకులు పోలీస్ స్టేషన్ లొ ఒకరికి పై ఒకరు పిర్యాదు చేసుకున్నారు. దీనిపై విలేకరులు పోలీసులను వివరణ కోరగా ఇరు వర్గాల పిర్యాదు పై విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని జిన్నారం సీఐ నయీముద్దీన్ తెలిపారు. ప్రభుత్వ పెద్దలు కల్పించుకొని కాంగ్రెస్ శ్రేణులను కంట్రోల్ చెయ్యక పోతే నర్సాపూర్ నియోజవర్గంలో అల్లర్లు చెలరేగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. చూద్దాం ప్రభుత్వ పెద్దలు, అధికారులు ఎలా స్పందిస్తారో నని నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృత సమానం

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్ :** ప్రతి తల్లి పుట్టిన తన శిశువుకు ఇచ్చే తల్లిపాలు ఆ బిడ్డ ఆరోగ్య ఎదుగుదలకు పునాదులని శివరాంపల్లి లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా ఆరోగ్య విభాగం మేనేజర్ కె. గౌరీ తెలిపారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలలు ఆ పై తల్లి పాలు పట్టడం శ్రేయస్కరమని ఆమె చెప్పారు. శనివారం మార్కండేయనగర్ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బస్తీ దావఖానలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా తల్లులు, మహిళలను ఉద్దేశించి పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ మాట్లాడుతూ నవజాత శిశువుకు తల్లి పాలు ఒక దివ్య ఔషధంగా పని చేస్తాయని, మొర్రు పాలు శిశువులో రోగ నిరోధక శక్తిని ఉత్పత్తి చేస్తాయన్నారు. కొందరు తల్లులు బిడ్డకు పాలు ఇవ్వడానికి ఇష్టపడరని, వారి అందానికి ప్రాధాన్యత ఇస్తుంటారని, అలాంటి వారికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని సూచించారు. అమృతం లాంటి పాలను బిడ్డకు ఇవ్వకపోతే తల్లి అనారోగ్య సమస్యలు ఎదుర్కొక తప్పదని ఆమె చెప్పారు. అంతకు ముందు అంగన్వాడీ టీచర్ చెల్లా రత్నం ఆకు కూరలు, కూరగాలయు, పప్పు దినుసులు, చిరుధాన్యాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆకు కూరలు, కూరగాయాలు, చిరుధాన్యాలు, పప్పు దినుసులతో కూడిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎ.ఎన్.ఎం. ప్రేమాదేవి, ఆశావర్కర్లు మంగ, మణేమ్మ, లక్ష్మీ, రేణుక తదితులు పాల్గొన్నారు.



## గుడిసెల శ్రీరాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**రాజపేట, ఆగష్టు 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన గుడిసెల శ్రీరాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 5000 రూపాయలు ఆర్థికసహాయం అందజేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు, కిష్టయ్య, యువజన అధ్యక్షుడు బూడిద శిరీష్, చామకూర మదారు, చామకూర వీరస్వామి, గోడిసెల శ్రీరాములు, భీమగాని సురేష్, గడ్డం సాయి, మోత్కూపల్లి బాలకృష్ణ, తండ వెంకటేష్, మార్క శివ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వాయంతో పని చేయాలి

**గండిపేట్(క్రైం మిర్రర్)** అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వాయంతో పని చేసినప్పుడే ప్రజలకు మెరుగైన వసతులు కల్పించగలరని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్చార్జీ, మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీలో మాన్సూన్ జీహెచ్ఎంసీ స్పెషల్ డ్రై వ్ స్వచ్ఛభారత్లో భాగంగా అన్ని విభాగాల అధికారులతో కలిసి ఆయన పాల్గొని ప్రారంభించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) వర్షాకాల సంబంధిత సమస్యలైన లెగసీ వ్యర్థాలు, నిర్మాణ శిథిలాలు, ఆకుపచ్చ వ్యర్థాల తొలగింపపై దృష్టిసారించి ప్రత్యేక పారిశుధ్య డ్రై వ్ను నిర్వహిస్తూ డ్రై డే లో పారిశుధ్య వివిధ అంశాలను పరిష్కరించడానికి వివిధ విభాగాలు, బృందాలతో కలిసి పర్యటిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా స్కూల్ విద్యార్థులకు ఎంటమాలజీ దోమల నివారణ పరిశుద్ధ కార్యాచరణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అందరూ తమ వంతు బాధ్యతగా పరిశు ద్ధంపై శ్రద్ధచూపించాలన్నారు. ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ పరిశుభ్రత కోసం సహాయం సామూహిక ఉద్యమానికి నాయకత్వం వహిస్తూనే, మహాత్మాగాంధీ కలలు కన్నా పరిశు భ్రమైన భారతదేశం నెరవేర్చాలని ప్రధానమంత్రి ప్రజలను ప్రొత్సహిస్తున్నారన్నారు. నరేంద్రమోదీ సోషల్ మీడియా ద్వార ప్రజల భాగస్వామ్యాన్ని ఎల్లప్పుడూ ప్రశ్నించారన్నారు. వ్యాప్తంగా పౌరులు నిర్వహిస్తున్న పరిశుభ్రత పనులను హైలెట్ చేయడానికి స్వచ్ఛభారత్ డ్రై వింగ్లో భాగడంగా మై క్లీన్ ఇండియా కూడా ఏకకాలంలో ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్వో రజనీకాంత్, డిపివో స్వాతి, వెటర్నరీ శ్రీకాంత్, ఎంటమాలజీ ఏఈ ఉదయ్కిరణ్, శానిటరీ జవాన్ శేఖర్, రాంకీ నర్సింహ్మారెడ్డి, ఎస్ఎఫ్ఏ జాషువా, విశాల్, ఎంటమాలజీ సీవో విజేందర్, ఆర్పీలు , ఉడుత లక్ష్మి, వాసులు, యువకులు పాల్గొన్నారు.